

# మీరు శ్రద్ధ తీసుకుంటారని తెలియచేయుము

ప్రత్యేకంగా క్రిస్టమస్ సమయమందు, మనము శ్రద్ధ తీసుకుంటామని చూపగల అనేక విధానాలున్నాయి, మనము దానిని నోటి మాటగా చెప్పగలము, వాక్యముగా వ్రాయగలము, ఫోను సందేశముగా పంపగలము, ఇవ్వగలము, పంచుకొనగలము, ప్రార్థించగలము, వండగలము, పాడగలము, వాయించగలము, హత్తుకొనగలము, నాటగలము, లేక పరిశుభ్రపరచగలము, కేవలము దానిని ప్రయత్నించుము.

ఇతరులకు ప్రేమను చూపుట పరిచర్య చేయుటలో చాలా ముఖ్యమైనది. ప్రధాన ఉపశమన సమాజ అధ్యక్షురాలు జీన్ బి. బింగమ్ ఇలా చెప్పారు: “నిజమైన పరిచర్య చేయుటలో ఒకరి వలన ఒకరు ప్రేమతో ప్రేరేపించబడవలెను . . . . ప్రేమతో ప్రేరేపించబడుట ద్వారా, అద్భుతములు సంభవించును, మరియు మన ‘తప్పిపోయిన’ సహోదరీలు, సహోదరులను యేసు క్రీస్తు యొక్క సువార్తను హత్తుకొనుటకు సమగ్రమైన విధానములను మనము కనుగొంటాము.”[1]

మనము శ్రద్ధ తీసుకుంటామని ఇతరులు తెలుసుకోనిచ్చుట, వ్యక్తిగత అనుబంధాలను పెంపొందించుకొనుటకు అవసరమైన మూలకము. కానీ వేర్వేరు వ్యక్తులు వేర్వేరు విధాలుగా సందేశమును పొందుతారు. ఇతరులు గ్రహించి, అభినందించే విధానాలలో వారు మన ప్రేమను తగినట్లుగా ఎలా వ్యక్తపరచగలము? మీ స్వంత ఆలోచనను ప్రారంభించుటకు కొన్ని ఉపాయములతో పాటు, మనము శ్రద్ధ తీసుకుంటున్నామని తెలియచేయుటకు ఇక్కడ కొన్ని విధానములున్నాయి.

## దానిని చెప్పుము

కొన్నిసార్లు ఎవరైన ఒకరి గురించి మీరెలా భావిస్తున్నారో చెప్పుట కంటే మేలైనదేది లేదు. అనగా, మీరు ఎవరైనా ఒకరిని ప్రేమిస్తున్నారని, మీరు వారిని మెచ్చుకొనుట, లేక మనఃపూర్వకముగా ప్రశంసించుటను కూడా అది కలిపియుండవచ్చును. ఈ రకమైన ధ్రువీకరణ అనుబంధాలను బలపరచుటకు సహాయపడును. (ఎఫెసీయులకు 4:29 చూడుము.)

- అతడు లేక ఆమె లక్షణాలలో ఒకదాని గురించి మీరెంతగా ప్రశంసిస్తున్నారో ఆ వ్యక్తి తెలుసుకొనుటకు ఒక అవకాశమును కనుగొనుము.
- సందర్శించుము, ఫోను చేయుము లేక మీరు వారి గురించి ఆలోచిస్తున్నారని ఆ వ్యక్తికి తెలియచేయునట్లు ఈ-మెయిల్, సందేశము, లేక కార్డును పంపుము.

## సందర్శించుము

ఒకరితో మాట్లాడుటకు మరియు వినుటకు సమయాన్ని వెచ్చించుట, అతడు లేక ఆమెకు మీరెంత విలువ ఇస్తారో చూపుటకు ఒక శక్తివంతమైన విధానము. మీరు ఇంటివద్ద, మందిరము వద్ద, లేక ఇంకా ఎక్కడ సందర్శించినప్పటికినీ, ఎవరో ఒకరితో మాట్లాడాల్సిన అవసరమున్న జనులు అనేకమంది ఉన్నారు. (మోషైయా 4:26; సి&ని 20:47 చూడుము.)

- వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా, ఒకసారి దర్శించుటకు ప్రణాళిక చేయుము. అతడి లేక ఆమె పరిస్థితులను నిజముగా విని, గ్రహించుటకు సమయాన్ని తీసుకొనుము.
- దూరము, సాంస్కృతిక కట్టుబాట్లు, లేక ఇతర పరిస్థితుల వలన గృహాలను సందర్శించుట కష్టమైనచో, సంఘ సమావేశాల

తరువాత ఇరువురూ కలిసికొనుటకు సమయాన్ని కనుగొనుటకు ఆలోచించుము.

### ఒక ఉద్దేశముతో సేవ చేయుము

ఒక వ్యక్తి లేక కుటుంబము యొక్క అవసరాలను గూర్చి జాగ్రత్త వహించుము. అర్ధవంతమైన సేవను అందించుట వలన మీరు శ్రద్ధ తీసుకుంటున్నారని తెలియును. అది బహూకరించే విలువైన సమయమును మరియు మీ ఆలోచనాయుక్తమైన ప్రయత్నముల విలువైన బహుమానాలను జతపరచును. "సేవ యొక్క సాధారణమైన చర్యలు ఇతరులపై శక్తివంతమైన ప్రభావాలను కలిగియుండగలవు," అని సహోదరి బింగమ్ చెప్పారు.[2]

- వ్యక్తులు లేక వారి కుటుంబాలను బలపరచు సేవను చేయుము, అవి ఏవనగా, తల్లిదండ్రులు దేవాలయమునకు వెళ్లగలుగునట్లు వారి పిల్లలకు శ్రద్ధవహించడం వంటివి.
- జీవితము క్షీణింపజేసేదిగా మారినప్పుడు సహాయపడు విధానముల కొరకు వెదకుము, అవి కిటికీలను శుభ్రపరుచుట, కుక్కను బయటకు తీసుకెళ్ళుట, లేక తోటలో సహాయపడుట వంటివి.

### కలిసి పనిచేయుము

లోతైన సంభాషణల ద్వారా కలవని వ్యక్తులున్నారు. కొందరికి, ఉమ్మడిగా ఉన్న ఆసక్తులను కనుగొనుట ద్వారా మరియు ఆ పనులను చేయుటకు కలిసి సమయాన్ని గడుపుట ద్వారా అనుబంధాలు యేర్పడును. మనము మన సహోదర, సహోదరీలతో "కలిసియుండి, బలపరచమని" (సి&ని 20:53) ప్రభువు ప్రేరేపించుచున్నాడు.

- కలిసి నడువుము, ఒక రాత్రి గుంపుగా ఆడే క్రీడను ప్రణాళిక చేయుము, లేక కలిసి వ్యాయమము చేయుటకు క్రమమైన సమయాన్ని ఏర్పరచుకొనుము.
- ఒక సమాజ లేక సంఘు పథకంపై కలిసి సేవ చేయుము.

### ఒక బహుమతి ఇవ్వుము

కొన్నిసార్లు కలిసి మాట్లాడుకొనుటకు అవకాశాలు పరిమితంగా ఉంటాయి. అనేక సాంప్రదాయాలలో, బహుమతులను ఇచ్చుట ఆదరణకు, మరియు సహానుభూతికి సూచనగా ఉన్నవి. అప్పుడప్పుడు, సాధారణమైన బహుమతి కూడా, మంచి అనుబంధమును పెంపొందించుటకు మీ యొక్క ఆసక్తిని తెలియచేయగలదు. (సామెతలు 21:14 చూడుము.)

- వారికి ఒక ఇష్టమైన విందును తీసుకొనివెళ్ళుము.
- ఒక వ్యాఖ్యానము, లేఖనము, లేక వారికి ఉపయోగపడగలదని మీరు భావించు ఇతర సందేశమును పంచుకొనుము.

### ప్రేమ కోసం ప్రయాస

మీరు పరిచర్య చేయువారిని మరియు మీరు ఎవరి కొరకైతే ప్రేరేపణ వెదకుచున్నారో వారిని గూర్చి మీరు తెలుసుకోగలిగినప్పుడు, వ్యక్తిగతంగా వారికి మీ ప్రేమను, మరియు శ్రద్ధను ఏవిధంగా తెలియజేయాలో మరింత ప్రత్యేకంగా మీరు నేర్చుకుంటారు.

ప్రేమను తెలియజేయుటను గూర్చియు, ప్రేరేపణను వెదకుటను గూర్చియు మరియు బహుమానములను ఇచ్చుటను గూర్చియు అమెరికాలోని, ఒరెగాన్‌కు చెందిన కింబర్లీ సేబోల్ట్ చెప్పుచున్నారు:

"జీవితము నన్ను నిరుత్సాహపరచినట్లుగా నేను కనుగొన్నప్పుడు, నేను లేచి జుచిని రొట్టెను, సాధారణంగా ఎనిమిది రొట్టెలను చేస్తాను. నేను తయారు చేస్తున్నప్పుడు, ఈ రొట్టెలు ఎవరికి అవసరమో తెలుసుకొనుటకు నేను చేసే మౌన ప్రార్థన నా ప్రత్యేక అంశము. వేడిగా ఉన్న జుచిని రొట్టె నా చుట్టూ ఉన్న పొరుగువారి గృహాలు మరియు జీవితాలలోనికి నాకు ఆహ్వానముగా ఉన్నప్పుడు వారిని నేను మరింత సరిగా తెలుసుకోగలిగాను.

"వేడిగా ఉన్న ఒక వేసవి దినమున, రోడ్డు ప్రక్కన సోలలతో కొలిచి నల్ల బెర్రీలు అమ్ముతున్న ఒక కుటుంబము వద్ద నేను కారు ఆపాను. నాకు నల్ల బెర్రీలు అవసరములేదు, కానీ, బల్ల వద్ద సన్నగా ఉన్న చిన్న బాలుడు, నేను అతడి తరువాతి కొనుగోలుదారునిగా అనుకొని, నన్ను చూచి ఉత్సాహము పొందాడు. నేను కొన్ని నల్ల బెర్రీలను కొన్నాను, కానీ నా వద్ద అతడికి ఒక బహుమానము కూడ ఉన్నది. నేను అతడికి రెండు రొట్టెలు ఇచ్చాను. అతడు అనుమతి కోసం తన తండ్రి వైపు తిరిగి, ఇలా చెప్పాడు, "చూడు, నాన్నా, ఈరోజు మనకు తినటానికి ఇప్పుడు ఎదైనా ఉన్నది." ఒక సులభమైన విధానములో ప్రేమను చూపుటకు లభించిన ఈ అవకాశము కొరకు కృతజ్ఞతతో నేను నింపబడ్డాను.

పన్నెండుమంది అపోస్తులుల సమూహములోని ఎల్డర్ జెఫ్రీ ఆర్. హాల్లాండ్ ఇలా వేడుకున్నారు, "ప్రతీ పురుషుడు మరియు స్త్రీ---మరియు మన పెద్దవారైన యువతీ, యువకులు---ఒకరినొకరి కొరకు హృదయపూర్వకమైన శ్రద్ధను చూపుటకు ఎక్కువ లోతైన ఒడంబడిక చేసుకొని, ఆవిధంగా చేయుటకు క్రీస్తు యొక్క పరిశుద్ధమైన ప్రేమ చేత మాత్రమే ప్రేరేపించబడుతూ . . . ప్రభువు యొక్క ద్రాక్షతోటలో, చేదోడు వాదోడుగా పని చేస్తూ; ప్రార్థనకు జవాబిస్తూ, ఆదరణను ఇస్తూ, కన్నీళ్ళను తుడుస్తూ, మరియు బలహీనమైన మోకాళ్ళను బలపరచుచు ఆయన యొక్క విస్తారమైన కార్యములలో మనందరి యొక్క దేవుడైన తండ్రికి సహాయపడెదము గాక."[3]

### యేసు క్రీస్తు శ్రద్ధ తీసుకొనును

యేసు క్రీస్తు లాజరును మరణమునుండి లేపిన తరువాత, "యేసు కన్నీళ్లు విడిచెను."

"కాబట్టి యూదులు---అతనిని ఏలాగు ప్రేమించెనో చూడుడని చెప్పుకొనిరి!" (యోహాను 11:35–36).

"నేను మీపై కనికరము కలిగియున్నాను," అని క్రీస్తు నీఫైయులతో చెప్పెను.. తరువాత ఆయన వారిలో రోగులైన వారిని,

బాధింపబడిన వారిని, వారిలో కుంటి, గ్రుడ్డివారిని పిలిచెను, మరియు "ఆయన వారిని స్వస్థపరచెను" (3 నీఫై 17:7–9 చూడుము).

ఇతరుల కొరకు ఆయన శ్రద్ధ తీసుకొన్నప్పుడు రక్షకుడు మనకు మాదిరిగా ఉన్నాడు: ఆయన మనకిలా బోధించారు:

"నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను. .

"ఇది మొదటిదియు, గొప్పదైన ఆజ్ఞ.

"నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞ దానివంటిదే" (మత్తయి 22:37–39).

**మీ శ్రద్ధ అవసరమైన వారెవరు? మీరు శ్రద్ధ కలిగియున్నారని వారికి మీరెలా చూపగలరు?**

ఇతరుల మాటలను ఆలకించుట, మనము వారియెడల శ్రద్ధ తీసుకుంటున్నామని వారికి చూపుటకు విధానాలను కనుగొనుటకు మనకు సహాయపడును. 2018 జూన్ లియహోనా సంచికలో పరిచర్య సూత్రముల వ్యాసము "మంచి శ్రోతలు పాటించే ఐదు విషయాలు" చూడుము.

"పరిచర్య సూత్రములు" వ్యాసములు ఒకరినొకరి కొరకు శ్రద్ధ తీసుకొనుటను నేర్చుకొనుటకు మనకు సహాయపడుటకు ఉద్దేశించబడినవి--- సందర్శనములందు సందేశములుగా పంచుకొనబడుటకు కాదు. మనము సేవ చేయు వారిని గూర్చి మనము తెలుసుకొన్నప్పుడు, మన శ్రద్ధ మరియు కనికరమునకు అదనముగా, వారికి అవసరమైన సందేశమును తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ మనల్ని ప్రేరేపించును.

**వివరణలు**


1.Jean B. Bingham, "Ministering as the Savior Does," *Liahona*, May 2018, 106.
2.Jean B. Bingham, "Ministering as the Savior Does," 104.
3.Jeffrey R. Holland, "Be With and Strengthen Them," *Liahona*, May 2018, 103.


© 2018 All rights reserved. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/17. అనువాద ఆమోదము: 6/17. Telugu. 15056 421 యొక్క అనువాదము